


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం జూలై 02,2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - బహుళ పక్షం
తిథి:ఏకాదశి ఉ8.54 వరకు వారం:మంగళవారం(భౌమ్యవాసరే)నక్షత్రం:భరణి ఉ6.18 వరకు తదుపరి కృత్తిక తె5.20 వరకుయోగం:ధృతి మ12.39 వరకుకరణం:బాలువ ఉ8.54 వరకుతదుపరి కౌలువ రా7.59 వరకువర్జ్యం:సా5.49 - 7.21దుర్ముహూర్తము:ఉ8.09 - 9.01రా10.57 - 11.41అమృతకాలం:తె3.01 - 4.34
రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ 9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 257 వైఎస్ఆర్/కడప మంగళవారం,02 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 257 YSR/KADAPA Tuesday, 02 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# అమ్మ పేరుతో ఒక మొక్క'..

### దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

దిల్లీ: జులై 01. (తరణం బ్యూరో)ప్రజలకు సందేశమివ్వడంతో పాటు.. వారితో మమేకమయ్యేందుకు ప్రతి నెలా చివరి ఆదివారం ఏర్పాటు చేసే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారు.వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి రేడియో ప్రసంగం చేశారు. మరోసారి ఎన్‌డీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో కొత్త ప్రచారానికి పిలుపునిచ్చారు.ఉత్తర భారతంలో భారీవర్షాలు2024 సార్వత్రిక ఎన్నికలు ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికలుగా మోదీ పేర్కొన్నారు. ఏ దేశంలోనూ ఇంత పెద్ద ఎన్నికలు జరగలేదని, 65 కోట్ల మందికి పైగా ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటు వేశారని అన్నారు. ఎన్నికల్లో ఎన్‌డీఏ (%చీణూ%) కూటమిని తిరిగి ఎంచుకున్నందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రక్రియపై తనకున్న విశ్వాసాన్ని ప్రజలు నిలబెట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "ఏక్ పేడ్ మా కే నామ్" పేరుతో తీసుకొచ్చిన కొత్త ప్రచారం గురించి ప్రస్తావించారు. "మా అమ్మ పేరుతో నేను మొక్క నాటాను. ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా ఒక మొక్కను నాటండి " అని దేశ ప్రజలకు



పిలుపునిచ్చారు. వచ్చే నెలలో జరగనున్న ఒలింపిక్స్‌లో పాల్గొననున్న భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేస్తారని దేశం ఆశిస్తోందన్నారు. వారిని ప్రోత్సహించేందుకు "చీర్4భారత్" హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించాలని కోరారు.

# 1995 నాటి సీఎంను చూస్తారు..

### చంద్రబాబు, లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ



మంగళగిరి: జులై 02. (తరణం బ్యూరో)గతంలో పరదాల సీఎంను మనం చూశామని.. ఇప్పుడు ప్రజల ముఖ్యమంత్రిని చూస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్, చంద్రబాబు మధ్య సరదా సంభాషణ జరిగింది.అధికారులు సెట్ అయ్యేందుకు ఇంకా టైమ్ పడుతుందనుకుంటా సర్.. ఇంకా పరదాలు కడుతున్నారు అని లోకేశ్ అనగానే.. లేదు సెట్ అయ్యారని చంద్రబాబు బదులిచ్చారు. కొంతమంది ఇంకా పరదాలు కట్టడం మానుకోలేదని.. బతిమిలాడి తీయిస్తున్నామని లోకేశ్ చెప్పారు. మళ్లీ అలాంటివి పునరావృతమైతే పరదాలు కట్టినవారిని సస్పెండ్ చేయడం తప్ప వేరే మార్గం ఉండదని సీఎం అన్నారు.ఎవరైనా సరే పాత రోజులు మరిచిపోవాలి. ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవు. రివర్స్ పోయే బండిని పాజిటివ్ వైపు నడిపిస్తున్నాం. స్పీడ్ పెంచడం తప్ప వెనక్కి వెళ్లే పరిస్థితి ఎవరికీ ఉండకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అలా ఉండకపోతే ఒక్క షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే అందరూ సెట్ అయిపోతారు. దానికి నేను సిద్ధంగా ఉన్నా. ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నా.. ఇక స్పీడ్ పెంచాలి. ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. చరిత్ర గుర్తు పెట్టుకోవాలి. నువ్వు కూడా అప్పట్లో కుర్రాడివి. నీకు కూడా ఐడియా లేదు. అప్పట్లో హైదరాబాద్ నుంచి బయల్దేరుతున్నానంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్ ఉండేది. ఇప్పుడు అంతలా ఉండదు కానీ.. తప్పు చేస్తే మాత్రం ఎవర్నీ వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి"అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం, మంత్రి లోకేశ్ మధ్య సంభాషణ జరుగుతున్న సమయంలో సభలో నవ్వులు పూశాయి.

# ఏపీలో పింఛన్ల పండుగ..

### లబ్ధిదారుకు స్వయంగా అందజేసిన సీఎం చంద్రబాబు

మంగళగిరి: జులై 01. (తరణం బ్యూరో)ఏపీలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.7,000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందిస్తోంది.దీంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మంగళగిరి నియోజకవర్గం పెనుమాక ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు పింఛను పంపిణీని ప్రారంభించారు.మంత్రి లోకేశ్, ఇతర అధికారులతో కలిసి గ్రామానికి చేరుకున్న సీఎం.. పూరిగుడిసెలో ఉన్న లబ్ధిదారు రాములు ఇంటికి వెళ్లి ముగ్గురు లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేశారు. లబ్ధిదారు కుటుంబసభ్యులతో మాట్లాడారు. త్వరలో ఇల్లు నిర్మించి అందజేస్తామని సీఎం వారికి హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారు కుటుంబసభ్యులు ఇచ్చిన టీ తాగారు. రాములు కుటుంబసభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొందరు పేదరికంలోనే పుట్టి అందులోనే చనిపోతున్నారని.. వారి జీవితాలు మారాలని చంద్రబాబు ఆకాంక్షించారు. దానికి ఏం చేయాలనేదానిపై ఆలోచన చేస్తామన్నారు. పిల్లల్ని బాగా చదివిస్తేనే జీవితాలు బాగుపడతాయని చెప్పారు.ఇప్పటి వరకు పింఛనుదారులకు రూ. 3,000 చొప్పున అందుతుండగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా ఆ మొత్తానికి ఒకేసారి రూ. 1,000 పెంచి రూ. 4,000 చేశారు. దీంతోపాటు ఏప్రిల్ నుంచే పెంచిన మొత్తాన్ని అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ. 1,000 చొప్పున కలిపి రూ.



7,000 నేడు పంపిణీ చేస్తున్నారు.పింఛన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తొలి రోజే 100 శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు కార్యాచరణ పూర్తిచేశారు. ఒక్కో సచివాలయ ఉద్యోగికి 50 మంది పింఛనుదారులను కేటాయించారు. అంతకుమించి ఉంటే కొన్నిచోట్ల అంగన్‌వాడీ, ఆశా సిబ్బందిని వినియోగించనున్నారు. ఏదైనా కారణంగా తొలి రోజు పింఛను అందుకోలేని వారికి రెండోరోజు వారి ఇళ్ల వద్దే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది అందిస్తారు. మొత్తం 65.18 లక్షల మందికి పింఛన్ల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4,408 కోట్లు విడుదల చేసింది.

# గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



హైదరాబాద్: జులై 01. (తరణం బ్యూరో)రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న వివిధ బిల్లులపై గవర్నర్‌తో చర్చించారు.ఈ భేటీలో అసెంబ్లీ సమావేశాలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశం చర్చకు వచ్చాయి. బిల్లులు, మంత్రివర్గ విస్తరణపై గవర్నర్, సీఎం చర్చించినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి వెంట ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.

# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే:

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

దిల్లీ: జులై 01 (తరణం బ్యూరో)కొత్త నేర, న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్‌కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ.. బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. "మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీ లేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి" అని వెల్లడించారు.కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధించినది హోం మంత్రి తెలిపారు. దీనికి ముందు దిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దానిపై మంత్రి స్పష్టత ఇచ్చారు.న్యాయ చరిత్రలో కొత్త అధ్యాయం"కొత్త న్యాయ చట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో 9.30 గంటలు, రాజ్యసభలో 6 గంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా



న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపీలకు లేఖ కూడా రాశా" అని అమిత్ షా తెలిపారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్దపీట వేశామని మరోసారి గుర్తు చేశారు.మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి.

02.07_Thur-Tharanam 1-8.qxd 7/1/2024 7:25 PM Page 2



# మైదుకూరు ఎం ఎల్ ఎ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన బి సి సంక్షేమ సంఘం



కడప, చిన్న చౌక్, జులై-01-(తరణం విలేఖరి)-జూన్ 30వ తేదీన మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను బి సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సంధర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ కడపజిల్లాలో బి సి ల సమస్యలను సుధాకర్ యాదవ్ కు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ సంఘ జిల్లానాయకులు బొర్రా రామాంజనేయులు, గంగయ్య, ఎగువగడ్డ పెద్ద రంగయ్య, తెల్లదార్ల మల్లి యాదవ్, నటరాజ్, పట్టుపోగుల సుబ్బారావు, సిద్దయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

**- అవ్వ తాతల ముఖంలో ఎన్నడూ చూడని చిరునవ్వు - కొమర**

**- మూడు నెలల బోనస్ తో 7వేల రూపాయల పంపిణీ - ఓబినేని**

**- లబ్ధిదారుల కుటుంబాలలో అంబరాన్ని అంటిన సంబరాలు**



ఒంటిమిట్ట జూలై 01 తరణం విలేఖరి మండల కేంద్రమైన ఒంటిమిట్టలో మాడా వీధి, బజార్ వీధి, కల్లా వీధి, నాగేటి తిప్ప చాకలి వీధులలో ప్రభుత్వ సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, పెన్షన్ దారులు, వికలాంగులు సంతోషంగా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన పెన్షన్ మొత్తం తమ కుటుంబాలు అవసరాలకి సరిపోతుందని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. చెప్పిన మాట మేరకు ఏప్రిల్ నెలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలల 3 వేల రూపాయల మొత్తాన్ని ఈనెల 4 వేల తో కలిపి మొత్తం 7000 రూపాయల గా పంపిణీ చేశారన్నారు. పెన్షన్ దారులు సర్వత్ర హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ మాజీ మండలాధ్యక్షుడు కొమర వెంకట నరసయ్య, ఒంటిమిట్ట మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మోదుగుల నరసింహులు, ఒంటిమిట్ట దేశం నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య, మున్నూరు రామకృష్ణయ్య, డాక్టర్ శివకుమార్, రేవెల్ల బాలమున్నయ్య, వార్డు మెంబర్లు గజ్జల అనంతయ్య, ఉగ్గురారపు లక్ష్మీదేవి, పసుపులేటి మల్లికార్జున, పత్తి కృష్ణయ్య, పసుపులేటి వెంకటరమణ, గుర్రంకొండ శ్రీనివాసులు మాడా వెంకటసుబ్బయ్య గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిటియం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి.

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా.**

**ఆర్డీఓ హరి ప్రసాద్.**



మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి మండలం సిటియం లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి పంపిణి కార్యక్రమం పండుగ వాతావ రణం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ఆర్డీఓ , సర్పంచ్, ఎంపీడీఓ భాను ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతి నిధులు, పీయస్ , పీడీఓ మరియు గ్రామస్తులు సిటియం గ్రామ పంచాయతీ లో ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు పెంచిన 4 వేల పెన్షన్ తో పాటు గతంలో మూడు నెలలకు మూడు వేల రూపాయలు కలిపి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారము ఈనెల 1వ తేదీ పింఛన్లు లబ్ధిదారులకు 7వేల రూపాయలు నగదు ఇవ్వడం జరిగిందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి ఎన్డిఏ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. టిడిపి,జనసేన మరియు బిజెపి ల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగడం తో పాటు రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు ఇదే విధంగా తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పింఛన్లు అందజేశారు.

# చంద్రన్న, పవనన్న చిత్రపటాలకు పాలాభిషేకం



ఒంటిమిట్ట జూలై 01 తరణం విలేఖరి రాజంపేట నియోజవర్గం పరిధిలోని మండల కేంద్రమైన ఒంటిమిట్ట లో సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గ్రామంలో నిర్వహించి తదుపరి శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వెనుకలు ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె వద్ద మండల సీనియర్ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదుపరి విలేకరుల తో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు ఈరోజు పెన్షనర్లకు ఏప్రిల్, మే, జూన్ మూడు మాసాల కలిపి వేయి చొప్పున కలుపుతూ మొత్తంగా 7000 రూపాయలు లబ్ధిదారులకు అందించి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు విధానాలు సరైనవని అన్నారు. మహిళా నాయకురాలు ఓబులేని సుబ్బు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వెంటనే నడవడంతో రాష్ట్రంలో సుస్థిర పాలన ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ రాందాస్, అడ్వకేట్ ఆదినారాయణ, మామిళ్ళ ఈశ్వరయ్య , మామిళ్ళ రామకృష్ణ పసుపులేటి వెంకటరమణ, పసుపులేటి మల్లికార్జున, గుర్రంకొండ శ్రీనివాసులు, సయ్యద్ చాంద్ బాషా, బోగ శంకరయ్య, మామిళ్ల శ్రీహరి, బివి రమణ, గుంటి ప్రసాద్, మోదుగుల చిన్న పెంచలయ్య, చెర్లోపల్లి శరత్ కుమార్ రెడ్డి, చిన్న కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మహేంద్ర, చెంచు గారి పల్లి శ్రీనివాసులు రెడ్డి, మఠం రాజు యాగల తిరుపాలు, జవాజి శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరాలకు పాల్పడిన వైవియు విసి, రిజిస్ట్రార్ లపై సిఐడి దర్యాప్తుచేయాలి

**-పిడిఎస్ యు.**



కడప , చిన్న చౌక్, జులై-01-(తరణం విలేఖరి)-ఆర్థిక నేరాలకు పాల్పడిన వైవియు ఎ ఎఫ్ యు లో కొనసాగిన విసిచింత సుధాకర్,రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యలపై ప్రభుత్వం జోక్యంచేసుకొని సిఐడి దర్యాప్తుచేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడలశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పిడిఎస్ యు విజ్ఞప్తి చేసింది.సంవత్సర పదవికాలంలో కోట్లాదిరూపాయలు అక్రమాలకు పాల్పాడ్డారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలో మంత్రి నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ..యోగి వేమన విశ్వవిద్యాలయం కొంతమంది అధికారులవలన వర్సిటీ విద్యావ్యవస్థ గాడితప్పిందని అంకన్న తెలిపారు... గత ఐదు సంవత్సరాలలో ముగ్గురు విసి లు రిజిస్ట్రార్ లు మారారని వారిలో ఉద్యోగాల భర్తీ, కంట్రోలర్ ఆఫ్ ఎక్షామినేషన్స్, సిడిసి, వర్సిటీ అభివృద్ధిపనుల్లో కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని వారిపై విచారణ చేపట్టాలన్నారు. ప్రభుత్వం మారిందనే సాకుతో రాజీనామాలుచేసి వెళ్తున్నారని, వారు తమ పదవీకాలంలో అన్నిరకాలుగా ప్రజాధనం దోచుకున్నారని అన్నారు. గత మూడు నెలల ముందు బి. ఈడి అడ్మిషన్స్ లో కాలేజీలకు బిల్డింగ్, అధ్యాపకులు, లైబ్రరీలులేకున్నా పర్మిషన్స్ ఇచ్చి సిఈ ఈశ్వర్ రెడ్డిని కలుపుకొని లక్షల రూపాయలు దోచుకున్నారన్నారు.ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే 60 మందిని ఒక్కొక్కరి దగ్గర మూడు లక్షలరూపాయలు వసూలుచేసి నియమించారని, వారికి యూనివర్సిటీనే జీతాలు ఇస్తున్నదన్నారు. అదేవిధంగా సిఈ లో వున్నా ఈశ్వరెడ్డి పదవీకాలం అయిపోయినాకూడా అక్కడే తిష్టవేసి అక్రమార్జణకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం రాజీనామాలతో సరిపెట్టకుండా వారిపై సిఐడి విచారణ చేయాలని దానికోసం పి డి ఎస్ యు ఎంతవరకైనా పోరాడుతుందన్నారు.

# వైద్యులు దేవుడితో సమా నం

**సర్పంచ్ జంబు సూర్యనారాయణ**



రాజంపేట/ నందలూరు. జూలై. 1(తరణం ప్రతినిధి) వైద్యులు దేవుల్లతో సమానమని నందలూరు మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు . సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా నందలూరు ప్రభుత్వ వైద్య అధికారి శరత్ కమల్ ను నందలూరు ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా సత్కరించడం జరిగింది. సందర్భంగా ఆయనకు శాలువా పూలమాలవేసి అభినందనలు తెలిపారు. వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎంతో గౌరవం ఇస్తూ మంచిగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శరత్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ కార్యదర్శి సయ్యద్ అమీర్, భాజపా యువనాయకులు గోపినేని హిమగిరినాథ్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు చామంచి పెంచలయ్య, శిరీషాల నాగేంద్ర, దండు నాగేశ్వరరావు,షేక్ మౌలా, తుమ్మది శివకుమార్, వైద్య సిబ్బంది లక్ష్మయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లి లో నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తిప్పారెడ్డిని ఘనంగా సత్కరించడం జరిగింది.

# నందవరం గ్రామంలో ఉదయం 6గంటలకే పింఛన్ పంపిణీ

**పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న దేశాయి నెట్వర్క్ అధినేత టీడీపీ పార్టీ మండల నాయకులు గురురాజ్ దేశాయి**



కర్నూల్ జులై 01తరణం బ్యూరో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా నందవరం గ్రామంలో కోటవీది, ఎస్సీ కాలిని, ఎంఆర్పి బిల్డింగ్ ఎన్టీఆర్ కాలిని, లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన దేశాయి నెట్వర్క్ అధినేత మరియు టీడీపి పార్టీ మండల నాయకులు గురురాజ్ దేశాయి, మరియు సచివాలయ సిబ్బందితో పాటు, మరియు టిడిపి పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, దేశాయి యూత్ అధ్యక్షులు. సాదిక్ భాషా, తోట పాండు, కల్లెలు శివ, జిమకల రవి, ఇస్రాయిల్, అజయ్, మరియు దేశాయి యూత్ సభ్యులు పాల్గొన్నారు...మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.7,000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బి.వి జయనాగేశ్వర రెడ్డి గారికి, లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు...

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు టిడిపి ప్రభుత్వం నెరవేర్చాలి

### -సిపిఎం రాష్ట్రనాయకులు కందారపు మురళి డిమాండ్.






కడప, చిన్న చౌక్, జులై-01-(తరణం విలేఖరి)- జులై 1, 2, తేదీలలో కడప స్థానిక ఉపాధ్యాయ భవనం మీటింగ్ హాల్ నందు కామ్రేడ్ ఐ.ఎన్. సుబ్బమ్మ ప్రిన్సిపల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కడపజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ముఖ్యమైన కార్యకర్తలకు "శాస్త్రీయ రాజకీయ శిక్షణా తరగతుల"ను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కందారపు మురళి ప్రారంభించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీకి అత్యధిక మెజార్టీయిచ్చి గెలిపించారని, ఎన్నికలముందు రాష్ట్రప్రజలకు తెలుగుదేశంపార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు నేడు సి.ఎం. గా నెరవేర్చాలని వారు కోరారు. మాజీ సి ఎం జగన్మోహన్ రెడ్డి అహంకార వైఖరి, అభివృద్ధి నిరోధక విధానాలు, కక్షసాధింపు చర్యలు, అవినీతి కారణంగా ఓడిపోయారని ప్రజలతీర్పును తెలుగుదేశంపార్టీ గుర్తుపెట్టుకుని జాగ్రత్తగా ప్రజారంజకంగా పరిపాలన సాగించాలని హితవు పలికారు. సిపిఎం రాజకీయ వైఖరి అధికారంలోవున్న ఏ పార్టీ ప్రభుత్వానికైనా నిర్ణయాత్మక ప్రతిపక్షంగా చట్టసభల్లో, ప్రజాక్షేత్రంలో, ప్రజా పోరాటాల్లో ఉంటుందని గుర్తు చేశారు. కడపజిల్లాలో ప్రత్యేకహెూదా, విభజన హామీల్లో భాగంగా ఇచ్చిన కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణంకోసం కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేయాలని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతిస్తున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హెూదా గాని, ప్రత్యేక ప్యాకేజిగానీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎందుకు అలా డిమాండ్ చేయలేకపోన్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో రాజీలేని పోరాటంచేయాలని వారు కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్, జి.శివకుమార్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, కె.సత్యనారాయణ, కె.శ్రీనివాసుల రెడ్డి, సిపిఎం కార్యకర్తలు విద్యార్థి యువజన కార్మిక మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్ బాబు..




కడప, జూలై 1 (తరణం విలేఖరి) చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోకి రాగానే ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా ప్రతి నెల నాలుగువేల పింఛన్ మరియు మూడో నెలల నుంచి నెలకు 1000 లెక్కన పెంచిన పించను మొత్తం 7000 రూపాయలు ప్రభుత్వ అధికారుల ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనేటట్లు చేసిన కార్యక్రమంలో 31 డివిజన్ మాజీ కార్పొరేటర్ మంకాల సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు చెప్పిన విధంగా పింఛన్లను పెంచి మరియు మూడో నెల నుంచి 1000 లెక్కన మొత్తం 7000 రూపాయలు తీసుకునే సమయాన పింఛన్ దార్ల కళ్ళలో ఆనంద భాష్పాలు మెరిసినయని అన్నారు. ఆయన మాట మీద నమ్మకంతోటే ఓట్లు ఓట్లు వేసినారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు..

# పెన్షన్ల పంపిణీ విజయవంతమైందన్న టిడిపి నేతలు

### - సీఎం పెన్షన్ పంచడం దేశ చరిత్రలో అరుదైన రికార్డు - ఎస్వీ రమణ
### - సీఎం చంద్రబాబు నాయుడు దేశానికి ఒక మార్గ నిర్దేశం - గజ్జల నరసింహారెడ్డి
### - అవ్వ తాతలలో అంతులేని ఆనందం- బొబ్బిలి రాయుడు



ఒంటిమిట్ట జూలై 01 తరణం విలేఖరి ప్రజా పింఛన్ల పంపిణీలో కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అధ్వరంలో ఒంటిమిట్ల మండలం పరిధిలో సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం కుటమి టిడిపి నాయకులు కార్యకర్తలు అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. వారు మాట్లాడుతూ పండుగ వాతావరణం లో ఒంటిమిట్ట మండలం పరిధిలోని అన్ని సచివాలయ పరిధిలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ 5:30 నుంచి నుండి ప్రారంభమై 7:00 ముగించారు.గడచిన మూడు నెలలకు పింఛను పెంపును వర్తింపజేసిన సీఎం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన 13 పంచాయతీ, పంచాయతీ కార్యదర్శి , సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీలను టిడిపి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం టీడీపిఅధ్యక్షుడ గజ్జల నరసింహా రెడ్డి, ఒంటిమిట్ట మండలం టీడీపి ప్రధాన కార్యదర్శ బొబ్బిలి రాయుడు, క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, వార్డు అధ్యక్షులు / క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్చార్జ్లు/ అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



ఒంటిమిట్ట జూలై 01 తరణం విలేఖరిఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాద్ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండల బిజెపి నాయకులు బాలరాజు శివరాజు కూటమినేతలతో కలిసి సోమవారం పంపిణీ చేశారు మొదటగా నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గడచిన మూడు నెలలకు పింఛను పెంపును వర్తింపజేసిన సీఎంచంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. ఇంటింటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులు కూటమి నాయకులతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, అరవ సుబ్బారెడ్డి, అడ్వకేట్ రామదాసు, బాలకృష్ణ, చౌడయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేసే ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు మాత్రమే.

### మదనపల్లె నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలకుంట నాగయ్య.



మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేసే ఏకైక నాయకుడు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే నని మదనపల్లె నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలకుంట నాగయ్య అన్నారు. సోమవారం మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ లో అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రతి కుటుంబానికి నిజమైన పండుగ దినమన్నారు. ప్రతి కుటుంబం లోని అర్హులైన పెన్షన్ దారులకు పెంచిన పెన్షన్ తో పాటు అదనంగా మూడు వేల రూపాయలు కలిపి ఏడు వేల రూపాయలు ఇవ్వడం లబ్ధిదారులు కుటుంబాలకు ఎంత గానో ఉపయోగ పడుతుందన్నారు. ఒక వైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం తో పాటు, మరో వైపు విద్యా సంవత్సరం మొదలైదని అలాగే వృద్ధుల ఆరోగ్యం కోసం వెచ్చించడానికి ఆసరాగా ఉ ంటుందన్నారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి, ఎన్డిఏ కూటమి తో కలసి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఆదర్శవంతం గా అభివృద్ధి చేస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజా రెడ్డి, మాలేపాడు గుడిసె ఉమా రెడ్డి, అమర నారాయణ, రామ్మూర్తి, నాగరాజు లు పాల్గొన్నారు.

# మదనపల్లి పట్టణం 34 వ వార్డు లో ఇంటింటా పెన్షన్లు పంపిణి.

### రాష్ట్ర చేనేత నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం.



మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం 34 వ వార్డు లో ఇంటింటా ఎన్టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని రాష్ట్ర చేనేత నాయకులు, మదనపల్లి జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు బొమ్మిశెట్టి పురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం పండుగ వాతావరణం లో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి ఏడు వేల రూపాయలు పెన్షన్ పంపిణి చేశారు. ఇందులో భాగంగా వేల్పుల వెంకటేష్,మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, సురేంద్ర, సురేష్, ఆది నారాయణ, రమణ రెడ్డి, తిరుమలేష్, రాం మోహన్ ల తో కలసి వార్డు లో పర్యటించి పెన్షన్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రం లో ఎన్డిఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే మార్పు మొదలైందన్నారు. ముఖ్యం గా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టు బడి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సంతకాలు చేసిన హామీలను అమల్లోకి తీసుకురావడం తో పాటు పెన్షన్ నాలుగు వేలకు పెంచి దేశం లోనే చరిత్ర ను సృష్టించిన ఘనతను సొంతం చేసు కున్నారని కితాబు నిచ్చారు. అంతే కాకుండా నిరుద్యోగులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం తెలుగుదేశం పార్టీ సాధించిన విజయ మన్నారు. పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తంతో ప్రతి కుటుంబం ఆనందంతో వెల్లి విరుస్తుందని వారి వ్యక్తిగత ఆరోగ్య భద్రతకు ఇది ఎంతో భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కారు బస్సు ఢీ - ముగ్గురికి గాయాలు



ఒంటిమిట్ట జూలై 01 తరణం విలేఖరి వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలం కడప - రేణిగుంట జాతీయ రహదారి పై పోలుబుచ్చయ్య గారిపల్లె గ్రామం వద్దగల ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలో ఇరుకు కనుమ బోటు దగ్గర ఆదివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ప్రమాదము జరిగినది. తిరుపతి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కడప నుండి చెన్నై ఎయిర్పోర్ట్ కు కారులో వెళుతున్న కారు రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో కారులో ప్రయాణిస్తున్న చంద్ర ఓబులేసు (38),హర్షద్ (28) అఫ్తాబ్ (28) అను ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. చికిత్స కొరకు 108 నందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది నేర స్థలం కు చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసి బస్సులో ఉన్న ప్రయాణికులను ఇంకొక ప్రైవేట్ ట్రావెల్ బస్సు నందు ఎక్కించి పంపడమైనది.

02.07_Thur-Tharanam 1-8.qxd 7/1/2024 7:25 PM Page 4



# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట/నందలూరు.జూలై. 1(తరణం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి విజయ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నందలూరు మండలం చెన్నయ్యగారి పల్లి గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పించాన్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి ఫించన్ ఇచ్చిన తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేయడంజరిగిందన్నారు. ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలోజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్,తెదేపా నాయకులు దేవిసెట్టి సుబ్బరాయుడు, రామస్వామి,లక్ష్మి నరసయ్య, సుబ్బారెడ్డి, పాలగిరి మల్లికార్జునరెడ్డి, మురళీ,కొండయ్య, ప్రణవ్, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే టిడిపి ప్రభుత్వం.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి.




కమలాపురం, జులై 1(తరణం విలేకరి) చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణం లా అనిపించింది పింఛన్ల పంపిణీసందర్భంగామేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉదయం 5 గంటల నుండి కడప నగరంలోని అలంఖాన్ పల్లిలో, గోకుల్ లాడ్జ్, బి కే .యం స్ట్రీట్,



శివానందపురం లలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి శాసన సభ్యురాలు ఆర్. మాధవి రెడ్డి.పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నిటిని కూడా అమలు చేస్తారని మెగా డీఎస్సీ మీద కూడా నోటిఫికేషన్ ఇచ్చారని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మీద కూడా సన్నాహాలు జరుగుతున్నాయని, మిగతా హామీలన్నీ కూడా త్వరలో అమలు చేస్తారని, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రము స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుందని, రాష్ట్ర రాజధాని కూడా నిర్మించబడుతుందని, పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, రాష్ట్రంలో కంపెనీలు కూడా తీసుకుని వచ్చి నిరుద్యోగ సమస్య కూడా తీర్చడానికి ప్రయత్నం చేస్తారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురబలకోట మండలం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ.

## టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్.





మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )తంబళ్ళ పల్లె నియోజక వర్గం కురబలకోట మండలం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ పాల్గొన్నారు. సోమవారం కురబలకోట మండలంలోని కడప క్రాస్, హరిజనవాడ మరియు దదాంవారిపల్లి నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశంపార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ లో భాగంగా పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ దారులకు పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు కార్యకర్తల తో కలసి నిర్వహించామని సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. పెన్షన్ దారుల ప్రతి ఇంటికీ వెళ్ళి పెరిగిన పెన్షన్ రూ.నాలుగు వేల రూపాయలు కు అదనంగా మూడు వేలు కలిపి మొత్తం గా ఏడు వేల రూపాయలను అంద చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారు కుటుంబానికి భరోసా నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ , జనసేన మండల అధ్యక్షులు దామోదర్, బి జె పి అధ్యక్షుడు చిన్నప్ప , దిగుడు భాస్కర్, దిగుడు గంగరాజు, తిమ్మయ్య, జయరాం రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఖదార్ బాషా,హాబీబ్, శంకర్ రెడ్డి,బయ్యారెడ్డి, విశ్వనాథ్ నాయుడు,టీడీపీ జనసేన బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల

రాజంపేట/ రైల్వే కోడూరు. జూలై. 1 (తరణం ప్రతినిది)2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే రూ. 4000 పెన్షన్ మరియు గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు సోమవారం రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచాయతీ లోని జ్యోతికాలనీ, యానాది సెంటర్, హరిజనవాడ, గంగరాజుపోడు గ్రామం, వి.పి.ఆర్. కండ్రిగ గ్రామపంచాయతీలో పెద్దరాసపల్లి,తాడేవారిపల్లి,అయ్యవారిపల్లి అరుంధతివాడ., వెంకటరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని అరుంధతివాడ, రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మాపురం ఇంకా పలు గ్రామాల్లో అధికారులు, సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారులను శాలువా పూలమాలతో సత్కరించి సామాజిక భద్రత ఫించన్ రూ.7000, వికలాంగులకు రూ. 6000, శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి రూ. 15000 అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు.ఈ కార్యక్రమాన్ని ముందుగా ఉదయం 5:30 గంటలకే రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచాయతీలోని జ్యోతికాలనీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి పింఛన్ ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే జూన్ 1 తేదీ నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని మాట ఇచ్చిన విధంగా సామాజిక భద్రత ఫించన్ రూ. 4000



ం గడిచిన మూడు నెలలకు 1000 చొప్పున 3000 కలిపి 7000 రూపాయలు ఫించన్ అందజేసి వారికి అండగా నిలబడటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే జ్యోతికాలనీ నివాసం ఉంటూ ఫించన్ కు అర్హులైన ఫించన్ రాని వారికి మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ నెల నుండి మీకు ఫించన్ వచ్చేవరకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని వారికి హామీ ఇచ్చి భరోసా కల్పించ డం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బత్యాల ని శాలువాలు గజమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు.

## 31వ వార్డు ఇంచార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ.

మదనపల్లె జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పెన్షన్ దారుల జీవితాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని 31వ వార్డు ఇంచార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం లబ్ధిదారులకు పెంచిన రూ.4 వేలతోపాటు ఎన్నికల హామీ మేరకు గత మూడు మాసాలకు అదనంగా రూ.3 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై రామకృష్ణతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫింఛన్ ఈరోజు పండుగ రోజు అని,ఒకే నెలలో రూ.7000 పెన్షన్ అందజేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. దేశంలో లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి ఎమ్మెల్యే హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.ఉదయం 5 గంటల నుండే ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లను అంద జేశామని, ఇక ప్రతి నెల ఇదేవిధంగా వార్డులో పెన్షన్లను పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో



ఆర్డీవో హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, శ్రీరాములు, మార్వారి రమేష్, మార్వారి వరుణ్, చలపతి,టైలర్ బాబు, సుజాతమ్మ, వై.జి.రామ చంద్ర, మోటుకు రమణ, పార్వతమ్మ,తిరుపాల్ నాయక్, పి.శ్రీనివాసులు నాయుడు, దాదు సాహెబ్ లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బొడ్డేడ మురళి లబ్ధిదారు రోగి వద్దకు పెన్షన్ పంపిణీ



(అనకాపల్లి.జూలై01,తరణం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,ఎం పీ సీఎం రమేష్ ఆదేశాలతో సోమవారం జీవీఎంసీ 80,వ వార్డు పాత 23వ వార్డులో పెన్షన్ లబ్ధిదారి కాండ్రేగుల జయలక్ష్మి అనారోగ్య కారణంతో వంద పడకల ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేసుకున్న కారణంగా ఆమె వద్దకే నేరుగా వెళ్లి రూ7,000/-పెన్షన్ 80వ వార్డు టీడీపీ అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు,మున్సిపల్ 23వ వార్డు అధ్యక్షులు మురళి వెళ్లి అందజేశారు,కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని రాబోయే రోజులలో మరిన్ని మంచి పథకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

# చంద్రన్న వచ్చాడు పెన్షన్ పెంచాడు

పుల్లంపేట జూలై 1 తరణం విలేఖరిరైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలందరూ తరపున జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆదేశాల మేరకు రైల్వే కోడలు ఇంచార్జి టీడీపీ నాయకులు ముక్క రూపానంద రెడ్డి పుల్లంపేట టిడిపి మండల ఉపాధ్యక్షులు కాపర్ల చంద్రశేఖర్ నాయుడు ,శిరీష లు చంద్రన్న పెంచిన పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు జూలై 1 వి తేదీ ఉదయం ఆరు గంటలకే పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. పుల్లంపేట దలవాయిపల్లి రెడ్డిపల్లి పరిసర ప్రాంతాలన్నీ తిరిగి పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి విజయ్ కుమార్ నాయుడు వర్ల ప్రసాదు ఆదినారాయణ రెడ్డి నారాయణ నాయుడు దలవాయిపల్లి మల్లు రాజారెడ్డికేతరాజుపలి పల్లి వెంకటసుబ్బయ్య టైలర్ సుబ్బయ్య రెడ్డిపల్లి శివాజీ వీఆర్వో రాధమ్మ నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



02.07_Thur-Tharanam 1-8.qxd 7/1/2024 7:25 PM Page 5



# కొత్త చట్టాల అమలులో మొదటి కేసుజిల్లాలో నమోదు ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

నిర్మల్ జులై 1(తరణం బ్యూరో ) జూలై 1 సోమవారం నుండి అమలు కారున కొత్త చట్టాల అమలులో నిర్మల్ జిల్లాలో మొదటి కేసుని లక్ష్మణ్ చందా పోలీస్ స్టేషన్ లో రిజిస్టర్ అయిందని ఎస్పీ డా.జి. జానకి షర్మిల అన్నారు- భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని,తెలిపారు ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం. 5కొత్త చట్టాల ప్రకారం జిల్లలో మొదటి కేసు :బీ చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతిలక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యు )గ్రామానికి చెందిన దేశ బోయిన పోశెట్టి అను వ్యక్తి 01 జూలై రోజు ఉదయం నర్సాపూర్ (డబ్ల్యు ) చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వల చుట్టుకొని చెరువులో మునిగి చనిపోయాడు. 01 జూలై నుంచి భారతదేశ కొత్త చట్టాలు అమలు కావడంతో, నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఎస్డీపీవో గంగారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ పర్యవేక్షణలో ఎస్.ఎచ్.ఒ సుమలత సెక్షన్ 194(1) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. ఎస్పి జానకి షర్మిల మాట్లాడుతూ జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు, సిబ్బందికి విడతలవారీగా శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన



కాలం వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని అన్నారు. కొత్త చట్టాల వర్తింపు నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు ఎస్పీజానకి షర్మిల తెలిపారు.

# కుమ్మరి వారి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలిగంపల్లి, జూలై 01 (తరణం ప్రతినిధి):చేవెళ్ల మండలం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో తంగడపల్లి గ్రామ వాస్తవ్యులు కుమ్మరి కిష్టమ్మ, కుమ్మరి కిష్టయ్య దంపతుల మనువడు, మనవరాలు, కుమ్మరి అనురాధ కుమ్మరి శ్రీనివాస్ దంపతుల కుమారుడు కుమార్తె చిరంజీవి నితీష్, చిరంజీవి వర్షిని ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి మాట్లడుతూ..చిరంజీవులు ఇరువురిని ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో హాయిగా ఆడుతూ పాడుతూ ఎదగాలని, చక్కగా చదువు కొని అత్యున్నత శిఖరాలను అందుకోవాలని, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు బేరి ఆంజనేయు లు యాదవ్, భేరి రఘురాం యాదవ్,జజ్జయిలా యాదయ్య యాదవ్, షాబాదు యాదయ్య గౌడ్, కుమ్మరి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయో



భిలాషులు, పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# అక్రమ భవన నిర్మాణాలపై ఉక్కుపాదం

## స్థలాల సేకరణను వేగవంతం చేయాలి..జడ్సీ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జూలై 01 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్రమ నిర్మాణాలు, అనుమతులకు విరుద్ధంగా చేపట్టే భవన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత అధికారులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ పి.ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను ప్రభుత్వం సులువు చేసిందని నిర్మాణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తగు అనుమతులు పొంది నిర్మాణపరంగా ముందుకు సాగాలని కోరారు. పట్టణ ప్రణాళికా విభాగం అధి కారులతో జడ్సీ ఉపేందర్ రెడ్డి శనివారం సాయంత్రం జోన్ సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారుల విస్తరణకై స్థలాల సేకరణ, జంక్షన్ల సుందరీకరణ, భవన నిర్మాణ అనుమతుల అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ, జాతీయ స్థాయి సంస్థలు, ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న ఈ ప్రాంతంలో నానాటికీ వాహనాల వినియోగం పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా రహదారుల విస్తరణను చేపట్టాలన్నారు. ఇందుకోసం భూసేకరణను వేగవంతంచేయాలని, ప్రభుత్వం కల్పించి న టీడీఆర్ వెసులుబాటును యజ మానులకు వివ రించాలని జడ్సీ ఉపేంద్రరెడ్డి సూచించారు. భవన నిర్మాణ అనుమతులను సకాలంలో జారీ చేసేలా చర్యలు




చేపట్టాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జోన్ పరిధిలోని పలు ప్రాంతాల సుందరీకరణ పనులను వేగవంతం చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ సిటీ ప్లానర్ మల్లిఖార్జున్, డిప్యూటీ సిటీ ప్లానర్ గణపతి, ఏసీపీ సురేందర్ రెడ్డి, సర్కిళ్ల ఏసీపీలు రాజ్ కుమార్, కెవెన్ మెహ్రా, టీవీఎస్ రవీందర్, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ తెలంగాణ ఉద్యమకారుడుగా రుద్ర శంకర్ కు ప్రముఖులచె అవార్డు ప్రధానం

నిర్మల్ జులై 1(తరణం బ్యూరో ) వివిధ రంగాలలో సేవలతో పాటు ఉద్యమాల్లోనూ ప్రతిభ కనబరిచిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన రుద్ర శంకర్ కు నిస్వార్థ తెలంగాణ ఉద్యమకారుడుగా ప్రముఖులచే రవీంద్ర భారతి లో అవార్డు సాధించారు ఆదివారం సాయంత్రం జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకారుడు వట్టి కోట ఆల్వార్ స్వామి స్మారక అవార్డును పద్మ విభూషణ్ మహాకవి బోయ భీమన్న సతీమణి రచయిత్రి హైమావతి భీమన్న రచయిత్రి సాహితి అధ్యక్షురాలు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డు ప్రశంశ పత్రంతోపాటు సన్మానింపబడ్డారు ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కామన్ డయాస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి కనకాచారి తెలంగాణ తల్లి రూపశిల్పి బి.వి.ఆర్ చారి రచయిత్రి డాక్టర్ పి లలితవాణి ప్రముఖ రచయిత సీనియర్ జర్నలిస్టు జయసూర్య ప్రముఖ సినీ దర్శకురాలు సూ రోజు మంజుల విమర్శకురాలు శైలజ విశ్వకర్మ డి ఆర్ కే తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్నతనం నుండే ఉద్యమకారుడుగా రాష్ట్ర,దేశ ప్రపంచ స్థాయిలో తనదైన శైలిలో సమాజానికి సహకారం అందించిన రుద్ర శంకర్ ను కొనియాడారు ఆల్వార్ స్వామి స్మారక అవార్డు తమకు లభించడం జన్మ ధన్యమైందని రాష్ట్ర ప్రముఖులంతా చేరి తమను సన్మానించడం



పట్లవారికి ఋణ పడి ఉన్నామని శంకర్ అన్నారు భవిష్యత్తులో పెద్దల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు శంకర్కు అవార్డు రావడం పట్ల నిర్మల్ ఖానాపూర్ వాసులు మిత్ర బృందంశ్రేయోభిలాషులు అభిమానులు అభినందించారు

# విద్యార్థులకు స్వంత ప్రతిభ పురస్కారాలు రాష్ట్ర పతి

## ప్ర ప్రథమ ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహిత వాల్గొట్ కిషన్

ఖానాపూర్ జులై 1(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లో ఇటీవల జరిగిన పదవతరగతి 2024 వార్షిక పరీక్ష లో అత్యధిక జి పి ఎ సాధించిన ఖానాపూర్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కు ప్రతిభ పురస్కారాల స్వంతం గా అందజేస్తున్నామని నిర్మల్ జిల్లా ప్రప్రథమ రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్గొ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారద్వాజ్ 9.8 మాస్కాపూర్ ఎ,స్వాతి హైస్కూల్ బాలికలు ఖానాపూర్ . బి.వర్షిత హైస్కూల్ సత్తనపల్లి ఎన్ వందన హైస్కూల్ బీర్నంది సుఫియా హస్నా ఖానాపూర్. ఎ వరలక్ష్మి హైస్కూల్ పాత ఎల్లాపూర్ రాహుల్ హైస్కూల్ సుర్జాపూర్ రష్మిత హైస్కూల్ హరిజన వాడ తిమ్మాపూర్ ఆర్కర్ శివరాజ్ జడ్పీపి పి ఎస్ రాజురా ఖానాపూర్ మండల స్థాయిలో 10 తరగతి ప్రతిభ పురస్కారం నకు ఎంపిక అయిన విద్యార్థులు కు నగదు పారితోషికం, ఎడ్యుకేషన్ %ఒ% ఎంప్లాయిమెంట్ దర్శినిలను అందచేస్తా మన్నారు దీనికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిర్మల్ డి ఈ ఓ డాక్టర్ రవిందర్ రెడ్డి, ఖానాపూర్ మండల విద్యాధికారి మధుసూదన్ లను ఘన సన్మానం చేయడం జరుగుతుందని ప్రతిభ పురస్కారాల దాత వాల్గొ కిషన్ తెలిపారు. పురస్కారాలతో విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల వాల్గొట్ కిషన్ ఉపాధ్యాయుడిని పలువురు అభినందించారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆనందోత్సవంతో మధురస్మృతులను గుర్తు చేసుకున్న బాల్య స్నేహితులు



పఠాన్ చేరు, జూలై 01 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక, 40ఏళ్ల తర్వాత నాటి ఉపాధ్యాయు లతో కలిసి కలుసుకున్న పూర్వ విద్యార్థులు బీహెచ్ ఈఎల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన 40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం బిహెచ్ఈఎల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయుల ను కలుసుకొని నాటి తీపి గుర్తులను పంచుకున్నారు. ఈ సందర్భంగా 1983-84 సంవత్సరంలో ఉపాధ్యాయు లుగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. స్నేహితులందరూ చదువుకున్న రోజుల్లో ఆడిన ఆటపాటలు చిలిపి చేష్టలను తీయటి మరుపురాని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరడం అభినందనీయమని, అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థులందరూ ముని ముందు పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ హితం కోసం పాటుపడాలన్నారు. అనంతరం పాఠశాలలో హాస్టల్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్ణ చందర్ రావు, అంజం రాజు, జె.శ్రీనివాస్, సి హెచ్ రమేష్, అశోక్ గౌడ్, సురేష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ల సేవలు మరువరానివి వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ మహాజన్ జితేందర్






ఖానాపూర్ జులై 1(తరణం బ్యూరో ) సమాజంలో డాక్టర్ల సేవలు మర్వరానివని వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ మహాజన్ జితేందర్ అన్నారు వాసవి వనితా క్లబ్ ఖానాపూర్ ఆద్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ కు చెందిన ముగ్గురు డాక్టర్లు నితీశ్ రాజా, డా "దినేష్ డా " సౌజన్య లను సన్మానించి జ్ఞాపికలను అందచేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ%శీ% విద్యాలయం వైద్యాలయంముఖ్యమైనవని జితేందర్ అన్నారు ఆధ్యాత్మికత భక్తి విద్యా జ్ఞానం తో పాటు ఆరోగ్యం అవసరమన్నారు ఈ సంస్థల సేవలే మానవాళికి అవసరం మన్నారు ఈ కార్యక్రమంవనితా క్లబ్ ఖానాపూర్ అధ్యక్షురాలు సి హెచ్ మానస రీజియన్ చేర్మెన్ మహాజన్ జితేందర్.స్రవంతి చోలేటి వరలక్ష్మి చిటికెసి బుమయ్యా మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాలే టార్గెట్ రెచ్చిపోతున్న అక్రమార్కులు

**పేదలను అడ్డుపెట్టుకుని కబ్జాల పర్వం, శేరిలింగంపల్లిలో జోరుగా ఆక్రమణలు**

**రెవెన్యూ సిబ్బంది పై విమర్శలు**

**మియాపూర్, హైదర్ నగర్, కేశవనగర్, ఇలా ప్రతి చోటా ప్రభుత్వ స్థలాలను టార్గెట్ చేస్తున్న అక్రమార్కులు కబ్జాలకు తెరలేపుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది. రోజూ ఎక్కడోచోట ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం అనేది సర్వ సాధారణంగా మారింది. వరుసగా జరుగుతున్న భూ కబ్జాలు ఆషా మాషీగా జరగడం లేదని, పక్కా ప్లాన్ తోనే కబ్జాలు జరుగుచున్నవి పలువురు అభిప్రాయపడు తున్నారు. దీని వెనుక ఉన్న సూత్ర ధారులు ఎవరు అనేది ఇంకా బయటకు పొక్కడం లేదు. రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల ఇండికేషన్ తోనే ప్రభుత్వ స్థలాల పూర్తి డిటెయిల్స్ తీసుకుని ఆక్రమ ణలకు దిగుతున్నారన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ముందుంటుంది పేదలు. వెనుకున్న ఆ పెద్దలు ఎవరు..రెవెన్యూ సిబ్బంది ప్రోద్బలమా, లేదా వైఫల్యమా.?**



శేరిలింగంపల్లి, జూలై 01 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్, హైదర్ నగర్.. కేశవనగర్ లలో ఇలా ఈ రెండు మూడు చోట్ల మాత్రమే కాదు, గత కొద్దిరోజులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇంత స్వేచ్ఛగా ఏమాత్రం తొణుకు బెణుకు లేకుండా ఈ కబ్జాల పరంపర సాగుతున్న వైనం చూస్తుంటే వీరి వెనుక ఎవరో అదృశ్య శక్తి ఉండే ఉంటారన్న అనుమానాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అందుకు గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలే నిదర్శనం. గచ్చిబౌలి నుంచి మొదలు, ఈ ఏడాది గచ్చిబౌలి డివిజన్ లో ఓ పార్టీ నాయకుడి నుండి మొదలైన ఈ కబ్జాల పరంపర ఇప్పటికీ కంటిన్యూ అవుతుంది. అనంతరం గోపన్ పల్లిలో ఈ ఏడాది జనవరి 20న ప్రభుత్వ భూముల ఆక్రమణకు పెద్దఎత్తున తెరలేసింది. వందలాది మంది జనాలు తరలివచ్చి ప్రభుత్వ భూముల ఆక్రమణకు శ్రీకారం చుట్టారు.ప్రభుత్వ స్థలాలే పక్కా టార్గెట్, శేరిలింగంపల్లి మండల పరిధిలో రెవెన్యూ గ్రామాలు, కూకట్ పల్లి మండల పరిధిలోకి వచ్చే బాగ్ అమీర్, హైదర్ నగర్, శంశీగూడ రెవెన్యూ గ్రామాల పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూ ములున్నాయి. వీటిలో కొన్ని కోర్టు కేసుల్లో ఉండగా మరికొన్నింటిని ఆయా అవసరాల కోసం ప్రభుత్వం వినియోగిస్తుంది. ఇక మిగతా భూములలో కొందరు అక్రమార్కులు పాగా వేసి వాటిని తమ సొంతం చేసుకునే పనిలో తలము నకలుగా ఉన్నారు. అక్రమార్కులు ప్రభుత్వ భూములను చెరబట్టి దర్జాగా నిర్మాణాలు సాగిస్తు న్నారు. అందుకు కొందరు రెవెన్యూ అధికారులు కూడా హితోధికంగా సహాయ సహకారాలు అం దిస్తుండడంతో కబ్జారాయుళ్ల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. పక్కా ప్లాన్తోనే భూ కబ్జాలు..మియాపూర్ భూ ఆక్రమణలదారులు భరితె గించి పోలీసుల మీద దాడులకు తెగబడ్డారు. అనంతరం పోలీసులు అప్రమత్తమై అందరిని అ క్కడినుంచి తరలించడమే కాదు చాలా మందిపై కేసులు కూడా నమోదు చేశారు. ఇదిలా సాగు తుండగానే హైదర్ నగర్ లో ఇంకొందరు భూ ఆక్రమణ లకు ప్రయత్నించారు. ఇక్కడికి పోలీసులు చేరుకోగానే అదే రోజు గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లిలో మరికొందరు కబ్జాలకు పూనుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వరుస గా జరుగుతున్న భూ కబ్జాలు ఏదో ఆషామా షీగా జరగడం లేదని, పక్కా ప్లాన్ తోనే చోటుచే సుకుంటున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు అనేది ఇంకా బయటకు పొక్కడంలే దు. అయితే రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల ఇండికేషన్ తోనే ప్రభుత్వ స్థలాల పూర్తి డిటెల్స్ తీసుకుని, పక్కా ప్లాన్ తోనే ఆక్రమణలకు దిగు తున్నారన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. వరుస అక్రమణలతో శాంతిభద్రతలకు భంగం కలిగించాలనేది వారి ప్లానా..లేక కేవలం ఆక్ర మణలకు ఒడిగట్టడమే లక్ష్యమా అనేది తేల్చ దంలో పోలీసులు నిమగ్నమయ్యారు.గోపాన్ పల్లి సర్వే నెంబర్ 34లోని 102 ఎకరాల 38 గుంటల భూమిలో కబ్జాలకు పాల్పడ్డారు. రెండు రోజులు పిల్లాపాపలతో అక్కడే ఉండి వండుకు తింటున్నారు.. ఆలస్యంగా తెలుకున్న రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కబ్జాలకు యత్నించిన వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారు. తదనంతరం గచ్చిబౌలి డివిజన్ కేశవనగర్, మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్, ఎంఏ నగర్, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, మాదాపూర్ దోబీఘాట్, చందానగర్, గంగా రం చెరువు, లింగంపల్లి డివిజన్ చాకలి చెరువు. చందానగర్ బచ్చుకుంట ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు ఇలా చాలాచోట్ల కబ్జాలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా చిన్నగా ప్రారంభమైన కబ్జాలు మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లతో తారాస్థాయికి చేరాయి. ఓ వైపు పోలీసులు మియాపూర్ గొపన్ పల్లిల్లో తలమునకలుగా ఉంటే ఇదే అదునుగా భావించిన కబ్జాదారులు హైదర్ నగర్ సర్వే నెంబర్ 172, గోపన్ పల్లిసర్వే నెంబర్ 37 లలో ఏకకాలంలో కబ్జాలకు పల్పడుచున్న రెవెన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి, అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు.

# నాలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

**ఆదేశాలు జారీ చేసిన..జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

శేరిలింగంపల్లి, 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ పి.ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. చందానగర్ సర్కిల్ పరిధిలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి జడ్సీ విస్తృతంగా పర్యటించారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. నాలాలలో వరద నీటీ ప్రవాహానికి అడ్డుగా ఎక్కడ ఆక్రమణలకు గురైనా ఉపేక్షించవద్దని, తక్షణమే కూల్చివేతలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఆదేశించాడు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, బయోడైవర్శిటీ విభాగాల అధికారులతో కలిసి చందానగన్ సర్కిల్ పరిధిలో మాదాపూర్ లోని ఏసీ బస్ స్టాప్ లో, తమ్మిడికుంట చెరువు, కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం, కొత్తగూడ అండ ర్ పాస్, అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ల రోడ్, పాస్, మియాపూర్ హెస్టి ఎఫ్ సి బ్యాంక్ చౌరస్తా నడిగడ్డ తండా ప్రాంతాలలో పర్యటించి రహదారులపై నిరునిలస్తున్న ప్రాంతాలను ట్రాఫిక్ కు అంతరాయం కలిగే ఇరుకైన ప్రాంతాలను జేడ్సీ పరిశిలించారు. తమ్మిడికుంట చెరుపు నీటి లెట్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించాలని, నాలాపై ఉన్న అక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిలగారు. అండర్ పాస్ లోపం కన్న బాక్స్ ట్రెయిన్లలో నిల్వ ఉన్న ఇసుక, ఇతర షర్థాలను తొలగించి నీరు నిల్వకుండా చూడాలన్నారు. వాహనాల రద్దీకి జరుగుణంగా ఎన్ ఇన్వెర్టన్



విస్తరించాలని జెడ్ సి ఉపేందర్ రెడ్డి సూచించారు. వర్షాకాలంలో పలు ప్రాంతాలలో రహదారులపై నీరు నిలుస్తుందటం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగు తున్నందున నివారణ చర్యలకు యుద్ధప్రాతిపదిన నేపట్టాలని చెప్పారు. మరింత మెరుగైన రవాణా కోసం రహదారులను సౌకర్యవంతంగా మార్చేందుకు అవసరమైన ప్రతిపాదలను రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ యస్ ఈ శంకర్, చందానగర్ సర్కిల్ ఈఈ రాజు, జోనల్ డిప్యూటీ సిటీ ప్లావర్ గణపతి, ఏసీపీ రాజ్ కుమార్. విఎంఓ.హెచ్ డాక్టర్ కార్తీక్, డీఈ ప్రవంతి. శ్రీనివాస్, ఏఈ సునీల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవము

శేరిలింగంపల్లి, జూలై 01 (తరణం ప్రతినిధి):జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాలులో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బిజె రావు, డాక్టర్ జి.శశికాంత్ (ప్రముఖ ఆర్థో వైద్యులు, స్టార్ హాస్పిటల్స్, నానక్ రాంగూడ) , డాక్టర్ నిగమ్ రిజిస్ట్రార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ సి యు చీఫ్ మెడికల్ ఆఫీసర్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరమ్ కన్వీనర్ కూడా అయిన కెప్టెన్ రవీంద్ర కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రదీపనము చేసి డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం అతిథులు శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలలో రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న 30 మంది వైద్యులను డాక్టర్ బీసీ రాయ్ పురస్కారంతో (శాలువ, పుష్పగుచ్ఛం, పగడి, జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హాస్య బ్రహ్మ శంకరనారాయణ రచించిన 'డాక్టర్ శతకం' గ్రంధాన్ని వైస్ ఛాన్స్ లర్ బీజే రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ (కొండాపూర్ కార్పోరేటర్) సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భగా ఉపకులపతి ఆచార్య బిజే రావు మాట్లాడుతూ..ఈ సమాజంలో అధ్యాపక వృత్తి తరువాత కుల, మత, ప్రాంతాలకు అతీతంగా గౌరవించే వృత్తి వైద్య వృత్తి" అని డాక్టర్ బీసీ రాయ్ (బిదాన చంద్ర రాయ్) లండన్ లో ఎమ్ ఆర్ సిపి, ఎఫ్ ఆర్ సి ఎస్ రెండు సంవత్సరాల మూడు నెలలలోనే పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన వైద్య విద్యార్థి" అని కొనియాడారు."స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత కలకత్తా వైద్య కళాశాలలో ఆచార్యుడిగా పనిచేశారు. వారు బెంగాల్ లో అనేక హాస్పిటల్స్, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలతో పాటు మహిళలకు, కాన్సర్ వ్యాధిగ్రస్తులకు, క్షయ వ్యాధిగ్రస్తులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక హాస్పిటల్స్ ను నెలకొల్పారు. మెడికల్ జర్నల్ పత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా, కలకత్తా మేయర్ గా, ఎమ్మెల్యే విశేషమైన సేవలందించారు. అఖిల భారత కాంగ్రెస్ సభ్యుడిగాస్వాతంత్రోద్యమం లో చురుకుగా పాల్గొన్నారు. ఐ ఎమ్ ఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఎమ్ సి ఐ (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ల స్థాపనకై విశేషమైన కృషి చేశారు. ఆ తరువాత మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు అధ్యక్షుడిగా నియమింపబడ్డారు. ఆయన స్వాతంత్ర్యానంతరం 14 జనవరి 1948 నుండి 1జూలై 1962 వరకు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన బెంగాల్ ఆధునిక ఆర్కిటెక్ గా గుర్తింపు పొందారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక పారిశ్రామిక కేంద్రాలను, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన 'బెస్ట్ ఫిజీషియన్', సామాజిక సంస్కర్త, ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలు మెరుగుపరచడానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు" అని కొనియాడారు. వారు భారత సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మ దినమైన జూలై 1వ తారీఖును 'జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించడంతో పాటు వివిధ రంగాలలో జాతీయ స్థాయిలో



లబ్ధప్రతిష్టులైన వారికి కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బీసీ రాయ్ పురస్కారాలతో సత్కరిస్తుంది అని అన్నారు. నేటి యువ వైద్యులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసికొని రోగులకు మెరుగైన సేవలు అందించాలి" అని కోరారు. మరొక అతిథియైన డాక్టర్ జి.శశికాంత్ మాట్లాడుతూ..ప్రస్తుతం పర్యావరణంలో అనేక మార్పులు సంభవించడం వలన జీవనశైలిలో కూడా అనేకానేక మార్పులు చోటుచేసుకున్నాయి. దీనివలన మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. మానసిక వత్తిడులు తీవ్రతరమౌతున్నాయి. దానికితోడు ఏ విధమైన శారీరక శ్రమ లేకపోవడం చేత, రెడ్ మటన్, క్రొవ్వు అధికంగా కలిగిన ఆహారము తీసుకోవడం వలన, ఊబకాయం వలన, మనం తీసుకునే ఆహార వస్తువులలో కల్తీ ఎక్కువగా ఉండటం వలన, నిద్ర లేమి వలన, తగినంత నీరు తీసుకోక పోవడంతో, పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన, మద్యపానం, ధూమపానం, మాదక ద్రవ్యాల వినియోగం వలన అనేక వ్యాధులకు గురవుతున్నారు. దీనితో పేదలకు, మధ్య తరగతుల వారు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వైద్యం పేదవారికి మరింత భారమైపోతూ ఉంది. దీనికి ప్రధాన కారణం వైద్య రంగం సేవారంగం నుండి వ్యాపార రంగంగా మార్పు చెందడమే. వైద్య శాస్త్ర వేత్తలు మరిన్ని పరిశోధనలు చేసి పేదవారికి వైద్య సేవల ఖర్చులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు కృషి చేయాలలి 'ని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యము' కావన ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నిత్య వ్యాయామం, ధ్యానం, నడక కనీసం ఒక నలభై నిమిషాలు చేయాలి. తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, తృణధాన్యాలు వినియోగించ దంతో పాటు మద్యపానము, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఫైబర్, క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కనీసం సంవత్సరానికి ఒకసారి అయిన జనరల్ చెకప్ చేయించుకొని ఏదైనా ఆరోగ్య సమస్యను గుర్తిస్తే అశ్రద్ధ చేయకుండ వెంటనే వైద్యుని సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హమీద్ పటేల్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు త్రివేణి, వాణి సాంబశివరావు, ధర్మసాగర్, జనార్ధన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, విష్ణు ప్రసాద్, కుమారి , దివ్య , వరలక్ష్మి , వీణ , సుజాత, హస్పిటల్ సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జులై 1(తరణం బ్యూరో ) ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలని, శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలాలవారీగా ప్రత్యేక అధికారులు ప్రభుత్వ



హాస్టల్ లు, త్రాగునీరు, సానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

02.07_Thur-Tharanam 1-8.qxd 7/1/2024 7:25 PM Page 7



# ఎన్నికల హామీలలో ఒక హామీని నెరవేర్చిన నాయకుడు..

### మాట తప్పని నేత చంద్రబాబు
### ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి






కమలాపురం, జులై 1(తరణం విలేఖరి) ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో హామీని నెరవేర్చినటువంటి నాయకుడు అనిమాట ఇస్తే తప్పక నెరవేస్తారని మాట తప్పని నేతగా చంద్రబాబు నాయుడు నిలిచారని ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు సోమవారం కమలాపురం మండలంలోని అన్ని పంచాయతీలలో టిడిపి నాయకులు పట్టణంలో నీ ఇందిరమ్మ కాలనీలో అవ్వ, తాతలకు, వికలాంగులకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయం సిబ్బందితో కలిసి ఎంఎల్ఏ పుత్రా కృష్ణ చైతన్య రెడ్డి పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుండి ఇంటి వద్ద నే వృద్ధుల కు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరంయన మాట్లాడుతూ.ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అవ్వా, తాతలకు రూ. 4000/-వృద్ధులకు ఏప్రిల్, మే, జూన్, నెలలకు కలిపి ఒకేసారి 7,000/-వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు 6000/- రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పింఛను 200 నుండి 2000 వరకు పెంచిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడు కు మాత్రమే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 3000 ను ఇప్పుడు నాలువేలకు పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే పుత్రా కృష్ణ చైతన్య రెడ్డి. అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడాలని అందరూ సుఖశాంతులతో ఉండాలని చంద్రబాబు నాయుడు పింఛను పెంచడం జరిగిందని అన్నారు. పింఛను పెంచినందుకు మీరందరూ చంద్రబాబు నాయుడుపై ప్రేమ చూపించి ఆశీర్వదించాలని కోరారు.అదేవిధంగా పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి 10,000/-వేల పింఛన్ ఇస్తున్నామన్నారు.కిడ్నీ తల సేమియా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 15,000/- పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాదర్బాషా కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి ఎల్లారెడ్డి పల్లె రామ సుబ్బారెడ్డి ధర్మారెడ్డి బోయిల శంకర్ రెడ్డి ఎన్టీఆర్ రమణ చినసుబ్బారెడ్డి దాది రామయ్య చెన్న కృష్ణారెడ్డి న్యాయవాది రవీంద్ర ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నబీ రసూల్ రెడ్డి కరీం రామకృష్ణారెడ్డి పుల్లారెడ్డి బీసీ కృష్ణయ్య సుబ్బారావ్ నాగేంద్ర రెడ్డి ప్రసాద్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పింఛనిదారులు పాల్గొన్నారు..

# స్టాప్ డయేరియా

### -డాక్టర్ రాజశేఖర్



పెండ్లిమర్రి జులై 01 (తరణం విలేకరి)నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోమవారం నాడు చీమల పెంట నందు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రజలకు అతిసార వ్యాదిని అరికట్టుటకు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు విధానం తెలిపి ఐఇసీ మెటీరియల్ డిస్ప్లే చేసినారు. వర్షా కాలం కనుక నీటిని కాచి,, వడపోసి త్రాగావలేనని, భోజనము చేసే ముందు చేతులు పరి సుబ్రముగా కడుక్కోవడము వలన డయేరియా ని అరికట్టవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమములో రవీంద్రనాథ్, సూపర్ వైజర్, రాధ సీ హెచ్ ఒ, రామసుబ్బయ్య హెల్త్ అసిస్టెంట్, కృష్ణ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాధ, దీన రాణి ఆశాలు పాల్గొన్నారు.

# మదనపల్లి నియోజకవర్గం లో ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణి.

### స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా.
### 42 సచివాలమాల పరిధిలో విస్తృత పర్యటన.



మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజక వర్గం లో ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణి లో స్వయంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఆరు గంటలకు సిటియం లో మెదలైన పింఛన్లు పంపిణి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చురుగ్గా పాల్గొంటు లబ్ధిదారులకు అంద జేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్ని వారికి వివరించి వారిలో ఆనందాన్ని చూడటం జరిగింది. ఈ క్రమం లో మొదట సిటిఎం 1- ఉదయం 6.00 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించగా అనంతరం సిటిఎం - 2, కొత్తవారిపల్లె - 2, తట్టివారిపల్లి, అమ్మ చెరువు మిట్ట,నీరు గట్టు వారి పల్లి, కురవంక, గాంధీపురం, నక్కలదిన్నె, అమ్మినేని వీధి,ఇందిరా నగర్, ప్యారా నగర్, దక్నీ పేట, త్యాగరాజు వీధి, దేవళం వీధి, నెహ్రూ బజార్,శాస్త్రి వీధి, బాక వానితోట, ఎన్విఆర్ వీధి, మోతీ నగర్,సుభాష్ రోడ్డు, వడ్డి పల్లి, రాచివేటి వారి పల్లి, రెడ్డివారి పల్లి, ముష్టూరు, నిమ్మనపల్లి, వలసపల్లి, కెసి పల్లి, మినికి, రామసముద్రం, పెద్ద కురప్ప పల్లె, ఆర్ నడింపల్లి,చెంబకూరు తదితర ప్రాంతాల్లో 42 సచివాలమాల పరిధిలో విస్తృతంగా పర్యటించారు. నేరుగా లబ్ధిదారులను కలుసుకొని ఏడు వేల రూపాయలు పెన్షన్ మొత్తాన్ని పంపిణి చేశారు. పెన్షన్ పంపిణి లో ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రతి నెల నేరుగా లబ్ధిదారులు ఇండ్లు కు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. పండుగలా కొనసాగిన పెన్షన్లు పంపిణి కార్యక్రమం లో మదనపల్లి మునిసిపల్ కమీషనర్ ప్రమీల, ఎంపిడిఓ భాను ప్రసాద్, ఆర్డీఓ హరి ప్రసాద్ తో పాటు మండలం స్థాయి అధికారులకు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, స్థానిక కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వాము లయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ఎవ్వరు ఇవ్వని విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ప్రతి లబ్ధిదారుకి 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. అలాగే ఎన్నిక సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తూచా తప్పక అమలు చేసి చూపుతారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఈరోజు నిజమైన పండుగ రోజు అని ఇలాగే ప్రతినెల పింఛన్ల పంపిణీ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# వృద్ధాప్యంలో లబ్ధిదారుల కు భరోసా ఇవ్వడానికి పించన్లు పంపిణి.

### 14 వ వార్డు లో పించన్లు పంపిణీ లో
### ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లి జులై 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వృద్ధాప్యంలో ఉన్న లబ్ధిదారుల కు భరోసా ఇవ్వడానికి పించన్లు మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచి పంపిణి చేయడం జరుగుతొందని 14 వ వార్డు లో పించన్లు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె మునిసిపాలిటీ 14 వ వార్డు నందు తెలుగుదేశం నాయకురాలు నజ్మాసుల్తాన,టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ వలి, ప్రశాంత్ ల ఆధ్వర్యంలో పించన్లు పంపిణి కార్యక్రమం జరగ్గా ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఏడు వేల రూపాయలు మొత్తాన్ని పంపిణి చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి టిడిపి ప్రభుత్వం లో పేదల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎన్టీఆర్ భరోస పెన్షన్లను మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పెంచడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా పెన్షన్ దారులకు ఎలాంటి అభద్రత ఆందోళన కలగకుండా వారి ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వము ఇంత పెద్ద ఎత్తున పెన్షన్ దారులకు లబ్ధి చేకూర్చిన పరిస్థితి లేదని అది కేవలం ఎన్డీఏ కూటమి సారధ్యంలో చంద్రబాబు నాయుడు ద్వారా మాత్రమే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్, కుమార్, వాసు, చలపతి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాజంపేటలో తెల్లవారుజాము నుంచే పింఛన్లు పంపిణి

### కూటమి పార్టీల శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు
### ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో టీ. మోహన్ రావు



రాజంపేట. జూలై. 1(తరణం ప్రతినిధి) సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని కూటమి పార్టీలకు చెందిన నాయకులకు సూచించారు.దీంతో రాజంపేట ప్రాంతంలోని కూటమి పార్టీలకు చెందిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సోమవారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని వారి వారి గ్రామాల్లో పట్టణాల్లో ప్రారంభించి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు బత్యాల చెంగల్ రాయుడు పలువురు టిడిపి శ్రేణులు లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులకు ముందుగా స్వీట్లు తినిపించి శాలువాలతో పూలమాలతో సత్కరించి వారి ఇంటి వద్దనే వారికి సంబంధించిన పింఛలను అందజేయడం పట్ల లబ్ధిదారులు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లకు జేజేలు కొట్టారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పింఛన్ల మొత్తాన్ని 3000 నుంచి 4 వేలకు పెంచు తామని ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడు నెలల కాలానికి 1000 రూపాయలు చొప్పున మొత్తం మూడు వేల రూపాయలను ఈనెల అందజేస్తున్న పింఛన్ 4000 రూపాయలకు కలిపి మొత్తం 7000 రూపాయలను లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 4000 చొప్పున పింఛన్లను అందజేస్తామని కావున పింఛన్దారులందరూ ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. రాజంపేటలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన వారిలో తాసిల్దారు, ఎంపీడీవో, ఈవోపీఆర్డి లతోపాటు మండల స్థాయి అధికారులు, నియోజవర్గ స్థాయి మండల స్థాయి కూటమి పార్టీలకు చెందిన నేతలు,ఆయా గ్రామ పంచాయతీల సచివాలయ కార్యదర్శులు, అధికారులు ,సిబ్బందితోపాటు ఆయా గ్రామాల్లోని వార్డులకు సంబంధించిన కూటమి పార్టీలకు చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛలను పంపిణీ చేసిన తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, స్పెషల్ అధికారిని హైమావతి



నెల్లూరు జూలై 01(తరణం బ్యూరో )సైదాపురంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంచన్లను తహసిల్దార్ ప్రవీణ్ కుమార్,ప్రత్యేకాధికారి హైమావతి టీడీపీ నాయకులు సురేంద్ర రావు,తదితరుల చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.పంచిన పింఛన్ తోపాటు గడిచిన మూడు నెలలకు సంబందించి మరే మూడు వేలు కలిపి అంటే ఏడువేల రూపాయల వంతున పెందను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శశి ఇంద్రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు





కడప, జూలై, 1 (తరణం బ్యూరో) :- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ ఐ సి డి ఎస్, పి డి ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు మాట్లాడుతూ... అర్జీలకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలలో1)చాపాడు మండలం చిన్నగురువలూరు గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి తనకు 61 సంవత్సరాలు పూర్తి అయినవని, ఆర్జీ ఇచ్చినా ఇంతవరకు వృద్యాప్య పెన్షన్ మంజూరు చేయలేదని, ఇప్పించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించారు.2)కడప మండల కేంద్రం మృత్యుంజయ కుంటకు చెందిన పి. రమణ ఇంటి స్థలం కొరకు అర్జీని సమర్పించి కోరి ఉన్నారు.3) కడప మండల కేంద్రం ఎర్రముక్క పల్లి చెందిన వి. రమాదేవి తన భర్త 16-2-2019 లో మరణించారని ఇంతవరకు పింఛన్ మంజూరు కాలేదని ఇప్పించాలని కోరారు.4)చెన్నూరు మండల రామనపల్లె కు చెందిన రవీంద్రా రెడ్డి తన ఆధీనంలో ముండ్లపల్లె గ్రామ సర్వే నెం. 147 లో , 148 లో 32 సెంట్ల భూమి తనది కాదని అధికారులు చెబుతున్నారని, తన భూమిని తనకు ఇప్పించసాలని ధరకాస్తు చేసుకొని ఉన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అభినందనలు తెలిపిన ఆల్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు



కడప, చిన్న చౌక్, జులై-01-(తరణం విలేఖరి)-మే 13వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగాజిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ఎప్పటికప్పుడు కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు చురుకుగా అమలుపరిచి ప్రముఖ రాజకీయ నాయకుల, జిల్లా ప్రజల మమన్ననలు పొందడం జరిగిందని సోమవారం ఆల్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ విజయ రామారావు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ లను కలిసి హృదయపూర్వక పూర్వక అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి ఎస్ టి లక్ష్మణ రావు (బీజేపీ.),ప్రతాపరెడ్డి( టిడిపి.),సుధాకర్(కాంగ్రెస్),మనోహర్ (సిపిఎం.),శ్రీనివాసులు(అమ్ ఆద్మీ పార్టీ) మొదలగువారు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

### మాజీ మండల అధ్యక్షుడు,గ్రామ సర్పంచి కృష్ణం రాజు





నెల్లూరు జూలై 1(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని జోగిపల్లి, జాఫలాపురం గ్రామాల్లో సర్పంచి క్రిష్టంరాజు, తదితరుల చేతులమీదుగా సోమవారం లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేశారు.ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పార్టీ టిడిపి అని నాయకులు పేర్కొన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో నాయకులు గిరి,క్రిష్ణమ నాయుడు, రమణయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ నూతన న్యాయ చట్టాలపై అవగాహన

### -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ "






కడప జులై 01 (తరణం ప్రతినిధి) కడప కేంద్ర కారాగారం నందు"భారతీయ నూతన న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు" నిర్వహించామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ "అన్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారతీయ న్యాయ సన్నిహిత -2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత -2023 , భారతీయ సాక్ష్య అధీనియం మొదలగు నూతన చట్టాల గురించి వివరించామని అన్నారు. కడప న్యాయవాది డి.సాయి వంశీకృష్ణ, నూతన చట్టాలపై అవగాహన కలిగించారు, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు మారిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అన్నారు. చట్టాలను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కడప కేంద్ర కారాగారము సూపరింటెండెంట్ ఐ.ఎన్ హెచ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ లు జవహర్ బాబు, రమేష్, మహిళ కేంద్రాకారకార సూపరింటెండెంట్ కృష్ణవేణి, వైద్యాధికారులు వినయ్ బాబు, నవీన్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, పారా లీగల్ వాలంటరీలు, న్యాయవాదులు ఖైదీలు పాల్గొన్నారు-పురుషుల కేంద్రకారాగారము , లీగల్ ఎయిడ్ క్లినిక్ ..పురుషుల కేంద్రకారాగారము మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు . ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలి అని అన్నారు. ఖైదీల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.ఎపాన్ ఇండియా ప్రచారం . "యువతను పునరుద్ధరించడం పాన్ ఇండియా ప్రచారం - 2024" జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించి వారికి న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024" లక్ష్యం అని న్యాయమూర్తి అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించడం మరియు న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024", ఖైదీలకు , వారి కుటుంబ సభ్యులకు బాల్యత్వ హక్కు మరియు అవసరమైన వారికి న్యాయ సహాయం గురించి అవగాహన కార్యక్రమము మొదలగు అంశాలపై పురుషుల కేంద్రకారాగారం నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో పురుషుల కేంద్ర కారాగారము , మహిళా కేంద్రకారగారము నందు ప్రచారం నిర్వహించడం జరుగుతోంది అని అన్నారు. ఈ ప్రచార సమయంలో జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించి వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము అని అన్నారు. ఈ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్

### తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు






నెల్లూరు జూలై 1(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని చాగణం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంచన్లను టిడిపి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు సీఎం చంద్రబాబు చిత్ర పటానికి నాయకులు, లబ్దిదారులు పాలాభిషేకం చేశారు.అనంతరం సుబ్రమణ్యం రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల నమ్మకాన్ని వమ్ము చేయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### -రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం కృషి
### -మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట జూలై 1:(తరణం విలేకరి) పేదల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాడని రాష్ట్ర అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఖాజీపేట మండలంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పథకంలో వృద్ధులకు 3000 రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెంచడంతోపాటు ఏప్రిల్ మే జూన్ నెలలో వెయ్యి రూపాయల చెల్లింపు హామీ ప్రకారం 7000 రూపాయలు వికలాంగుల ఆత్మస్థైర్యం నింపేందుకు గత వైసిపి ప్రభుత్వంలో 3000 రూపాయల పెన్షన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 6000 రూపాయలు చేయడంతో పాటు మంచానికే పరిమితమైన వారికోసం 5000 రూపాయల నుంచి 15 రూపాయలకు పెంచడంతో పేదవారి కుటుంబాలలో ఆత్మస్థైర్యం నింపారని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కొనియాడారు అదేవిధంగా ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.